# భూమి యింకా గుండ్రంగానే వుంది

-న. శ్రీనివాస్

మంగళసూత్రం ఆయుర్దాయాన్ని నూరేళ్ళుగా నిర్ధారించారు- మనవాళ్ళు. బాల్య వివాహాలప్పుడు దాని ఆయుర్దాయం నూట ఐదేళ్ళ నుండి నూట తొమ్మిదేళ్ళు. ఇప్పుడైతే కనిష్ఠంగా నూట పద్దెనిమిదేళ్ళు. మన సగటు ఆయుర్దాయం యిప్పుడు పెరిగిందిగదా. ఇంకా పెరుగనుంది గదా. అందుకని, అన్నిరకాల మందులూ అందుబాటులో వున్నందున, అందుబాటులోనికి రాబోతున్నందున. దాని కనీసపు ఆయుర్దాయం మట్టుకు ఖచ్చితంగా అందులో ఒకరు ఈ లోకాన్ని విడిచిపోయేంత వరకే- పునర్వివాహం లేనప్పుడు. అవి వుంటే దాని ఆయుర్దాయాన్ని ఖచ్చితంగా లెక్కేయడం కుదరదు.

రాధక్క- శివన్నల కాలానికి ఆ బంధం ఆయుర్దాయపు గ్రాఫు నూట ఐదు- నూట తొమ్మిది మధ్య కొట్టుమిట్టాడుతోంది. కానీ, వీళ్ళ అసాధారణ పరిస్థితుల మూలంగా ఆ తాళి ఆయుర్దాయాన్ని ఎలా లెక్కగట్టాలో స్టాటిస్టిక్కుల్లో తలకాయ ముగ్గుబుట్టయిన వాడ్ని కూడా తికమక పెట్టక మానదు. ఆ బంధాన్ని లెక్కగట్టేది యిద్దరూ ఒక్క గుడిసె కప్పుకింద, గుడిసె ద్వారం కిందుగా వంగి లోపలకూ బయటకూ ఈనుతున్నప్పుడే గదా- కాకపోతే అందులో ఒకరు ఈ లోకంలో లేకుండా పోవాలిగదా. అవేమీ జరగలేదు. శివన్న ఆ వాడలోని వాళ్ళ కట్టెదుటే రోజూ అటూ యిటూ తిరుగుతూ కన్పిస్తున్నాడు. రాధక్క కూడా గంపెడు పిల్లల్తో పెంట కుప్పల మీద చెద పురుగుల్ని తోడుతూ కన్పిస్తూనే వుంది. వాడకట్టు వాళ్ళందరికీ. ఆమె తాళేం తెగిపోలేదు శివన్న దుక్కలా వున్నందున. రాధక్క లెక్కలు తెలియందేమీ కాదు. ఆమె తాతలు, తండ్రులు పటేలు, పట్వారీ లాంటి గిరుల్ని ఎక్కి దిగిన వాళ్ళే. అంచేత తాళి దారం ఎంత కాలానికి 'పెరుగ'గలదో సగటున లెక్క చూసుకోగలదు. ఆ సగటు కాలానికి చాలా ముందుగానే ఒళ్ళో పిల్లవాడు పొరపాటున వేలాడబడ్డా కూడా తెగిపోనంతటి గట్టి దారంతో నల్లపూసలు గుచ్చుకుంటుంది. అంగట్లో దొరికే అడ్డమైన దారాల్ని వాడదు. తిరిగి తిరిగి బలమైన దారాన్ని సంపాదిస్తుంది బుక్ బైండింగు చేసే వాళ్ళ దగ్గర. అంచేత రాధక్క తాళి గట్టిగానే వుంది. అలాగని వాళ్ళిద్దరూ ఒక్క ద్వారం కిందుగా ఈగడంలేదు. వేరే వేరే ద్వారాల కిందుగానే ఈగుతూన్నారు. రాధక్క ఈగిన ద్వారాన్ని శివన్న ఈగడు. శివన్న ఈగుతూన్న ద్వారాన్ని రాధక్క ఈగదు. వాళ్ళు ఒక్క గుడిసె కప్పుకిందనే గానీ వేరు వేరు రూముల్లో వుంటున్నారు కాబోలు అన్న సందేహం వస్తుందేమో! కాని అది నిజం కాదు. నిజానికైతే వాళ్ళు పిలిస్తే 'ఓయ్ం' అనేంత దూరంలోనే వుంటారు గానీ ఒక్క యింట్లో గాదు. వేరు వేరు యిళ్ళల్లోనే. ఆమె పుట్టింట్లో వుంది కాబోలు అన్న మరో సందేహం రావచ్చు. కానీ అది ఆమె పుట్టిల్లు కాదు. మెట్టిల్లే! అది ఆమె మగడే కట్టించిన మరో యిల్లు కావచ్చునన్న మరో సందేహం రేకెత్తవచ్చు. మగడేం కట్టించి యిస్తాడు, అతడికే వంగి నడవాల్సినంతటి ఎత్తు గుడిసె! అసలు విషయమేమిటంటే రాధక్క - శివన్నలవి వేరు కాపురాలు. వేరు కాపరాలు అంటే మరో అనుమానం రావచ్చు. కానీ, ఏ అనుమానమూ అక్కర లేదు. శివన్న మరో ఆవిడను చేసుకోలేదు, రాధక్క మరో మగడ్ని చేసుకోలేదు. కేవలం వేరువేరుగా వుంటూన్నారు, వేరు వేరు కప్పుల కింద. అన్నీ వేరే. కుంపట్లు, కంచం, మంచం అన్నీ. ఆదదిక్కు లేని గుడిసె శివన్నది. మగడు కన్నెత్తి చూడని సంసారం రాధక్కది- పిల్లలు తప్ప. అలాగని వాళ్ళు ఆపదల్లో వున్నప్పుడు బొత్తిగా శివన్న వాళ్ళ మొహమే చూడడని కాదు. ఆపద సమయాలల్లో ఆదుకుంటూంటాడు.

---

## బాల్యమే బంగారు కుల

తోటివారితో చేరి సంతోషమొందు
పాలు కారెడి బాల్యమున్ పంజరమున
చిలుకరీతిని బంధించి చిత్రహింస
పెట్ట బూనుట తగదయ్య పెద్దలార
వారి బంగారు భవితయు వాస్తవముగ
విశ్వవిజ్ఞాన కేంద్రమై వినుతిగాంచ
చెత్తకుండిగ బాల్యమున్ చేయకుండ
వెలుగుబాటను చూపుడు విజ్ఞులార

-సముద్రాల వేణుగోపాలాచార్య

---

పెళ్ళాం మొగుడు ఎదురెదురు పడ్డా కూడా మామూలుగానైతే తలలెత్తకుండా దాటేసుకుంటారు. శివన్న గుడిసెకు రాధక్క రాదు. రాధక్క పూరింటికి శివన్న పోడు మామూలు సమయాల్లో. ప్రత్యేక సందర్భాల్లో అంటే మరేదైనా అనుమానం రావచ్చు. అలాంటి అనుమానాలకేలాంటి ఆస్కారం లేదు. వాళ్ళిద్దర్నీ యిప్పుడు భార్యాభర్తలు అనాలో, అనగూడదో అది న్యాయపరమైన చిక్కు ప్రశ్న. విడివిడిగా వుంటూన్నారు. ఏడేళ్ళు ఏం ఖర్మ దశాబ్దాలు గడిచిపోయాయి. లాయర్ల చేత జుట్టు పీకించగల కేసు రాధక్క-శివన్నలది.

రాధక్క-శివన్నలు భార్యాభర్తలన్నది నిజం. వాళ్ళ పెళ్ళిలో వాళ్ళ తలల మీద అక్షింతలు చల్లినవాళ్ళు యింకా బ్రతికే వున్నారు- సాక్ష్యం కావాల్సి వస్తే. వాళ్ళు కాపరం చేశారన్నది అంతకన్నా నిజం. దానికి సాక్ష్యం కట్టెదుట ఆడుకుంటూన్న వాళ్ళ గంపెడు పిల్లలు. ఏవో మాట పట్టింపులు వచ్చి వుంటాయి. భీష్మ ప్రతిజ్ఞలు చేసుకుని వుంటారు- ఇక తాము కల్సి కాపరం చేయంగాక చేయం అని. ఉప్పు కలిసి పప్పు వుడకనే ఉడకదు. తమ కాపరం కల్సి సాగనే సాగదు. పిల్లలకు ఎవరో అంటూంటేగానీ తెలీదు శివన్న వాళ్ళ తండ్రి అని. పిల్లలందరూ తల్లి దగ్గరే. న్యాయపరమైన చిక్కులేం లేవదీయలేదు శివన్న.

రాధక్క తాతలు, తండ్రులు, పటేలు, పట్వారీ గిరుల్ని కొల్చిన వాళ్ళు కాబట్టి ఆమె తనకుగా తాను పలకా బలపాలు పుచ్చుకోకపోయినా జన్యువులు పుట్టుకతోనే కల్సి వస్తాయి గదా. వాటిల్లో 'లా' పాయింట్లు కూడా కల్సి వుంటాయి గదా బుర్రలో. శివన్న చదువు సంధ్యలేం వున్నవాడు కాదు. అమ్మాయిలకు తెలియని వయస్సులోనే పెళ్ళిళ్ళు. బుద్ధి తెలిశాక విడాకులు- మరో పెళ్ళి- యిద్దరికీనూ. ఈ తంతు చాలా తేలికగా జరిగిపోతూండేది. ప్రపంచ నాగరికత ఇరవయ్యో శతాబ్దంలో సాగుతూండగా వాళ్ళ బ్రతుకులు పద్దెనిమిదో శతాబ్దంలో నడుస్తున్నా విడాకుల్లో మాత్రం పాశ్చాత్యులతో పోటీపడి ఓ గట్టి గుద్దు గుద్దారు హనుమంతుడు భీముడినిలా.

రాధక్క-శివన్నల విషయంలో యిలాంటిదే జరిగింది- అసాధారణమైన ఆలస్యంతో. విడాకులేం తీసుకోలేదు అఫీసియల్‌గా! పతిని విడువరాదు పదివేలకైనను అనుకుని వుంటుంది. మగువలందరకును మగలె దేవతలయా అనుకుని వుంటుంది. బుడమకాయ చేదు ముదిమిన తీపగు అనుకుని వుంటారు గానీ ఆ చేదు ఎంత కాలానికీ తీపి పడలేదు. పిల్లలకు చదువు సంధ్యలేం లేవు. ఆ ప్రాంతాల్లో బళ్ళు కూడా లేవు. చిన్నతనం నుండే చేయదగిన పనులు చేసుకోవాలి, తినాలి.

శివన్న రోజూ దగ్గర్లో వున్న చిట్టడవికి పోవడం, మోపెడు కర్రల్ని కొట్టి మోపుగట్టుకుని తెచ్చి వూర్లో అమ్మడం- రోజుకు వీలైనన్నిమార్లు. వండుకోవడం, తినడం రాత్రికి కల్లో, సారానో తాగడం పండుకోవడం. భోగమేటికి నుపభోగంబెనెక్కుడు అన్నట్లు అతడి మామూలు రోజుల్లో బ్రతుకు విధానం. పెళ్ళిళ్ళ సీజన్లలో, ప్రత్యేక సందర్భాల రోజుల్లో మాత్రం అతడి రోజువారీ కార్యక్రమాల స్వభావాల్లో మార్పులుండవచ్చు. భీష్ముడు పెళ్ళే చేసుకోనని ప్రతిజ్ఞ చేసి బ్రతికున్నంతవరకూ పాటించాడు. మాగిరాలిన పళ్ళు

## మా ఊరి బస్సు

**మా** ఊరి బస్సు వస్తే చాలు
ఒక ఆత్మీయుని రాకలాగుంటుంది
ఆప్యాయపూరిత ఆనందాన్నిస్తుంది
నిరీక్షణలో గడిపిన క్షణాలన్ని
ఒక్కసారే మటుమాయమవుతాయి

దాని రాక కొంచెం ఆలస్యమైతే
తల్లి కోడి కనిపించకపోతే
పిల్లలన్ని తల్లడిల్లినట్లే
క్షణంలో కలకలం రేగుతుంది

దానిలో కూర్చొని పయనిస్తుంటే
తల్లి కోడి తన రెక్కల క్రింద దాగిన
పిల్లల్ని గద్దవాటు నుంచి రక్షించినట్లే
సంపూర్ణ సురక్షితాన్నిస్తుంది.

పేదోళ్ళను దింపేయదు
గొప్పోళ్ళను చంకనేసుకోదు
వికలాంగులపై చికాకు లేదు
వృద్ధులను చూసి చీదరించుకోదు
రోగులను అసహ్యించుకోదు
మానవీయ దినచర్యలో నిత్యం
అందరి ప్రేమతో పెనవేసుకొని
మానవత్వానికి జీవం పోస్తుంది.

**-కనపర్తి రాజశేఖరమ్**

మరల చెట్టుకు పోలేదు.

సుగుణవంతురాలు సుదతియై యుండగ, బుద్ధి మంతులగుచు పుత్రులొప్ప, స్వర్గమేటికయ్య సంసారి కింకను అనుకున్నాడు. పిల్లల్ని భార్య చూసుకుంటోంది గదా. వెలదిజూసి ఏల వేడుక పడుదురో అనుకున్నాడు. గతులు సతుల వలన కానంగలేరయా అనుకున్నాడు. స్త్రీల చేత నరులు చిక్కునబడుదురయా అనుకున్నాడు. ఆశ దప్పినప్పుడతడెపో ఘనయోగి అనుకున్నాడు. ఊరకున్నవాడె వుత్తమ యోగిరా అనుకున్నాడు. మమత విడువకున్న మరలునా యోగంబు అనుకున్నాడు. భామల పొడగన్నీ- చిత్తమునను చింతసేయదేని, వాడె పరమయోగి వర్ణింప జగమున, ఆశలుడుగునట్టి అయ్యలు ముక్తులు అనుకున్నాడు. భోగమందు గలదే మోగమందున్నటుల్ అనుకున్నాడు. గరిత విడినవాడు కానరాడాయెరా అన్నదాన్ని అబద్ధం చేసి చూపాడు. కన్నెమీది ఆశ లేనివాడు లేనేలేడు అన్నదాన్ని అబద్ధం

## నాంపల్లి నానీలు

**సూ**ర్యుడు
నిప్పులు చెరుగుతున్నాడేం
భూదేవి
మళ్లీ చెంతకు చేరిందని

దాసులవడం / మంచిది కాదు గానీ
జేసుదాసు పాటకు
తప్పదు మరి!

గులాబీకి / అంత పొగరెందుకు
ముళ్ళు తనను
కాపాడుతాయనా?

అద్దమేమన్నదనీ
బద్దలు కొట్టావ్!
ముఖాన్ని
తడుముకుంటే పోయేదిగా.

జన్మ ఖైదుకు / అర్థం తెలుసా
పెళ్ళి చేసుకో
అదే తెలుస్తుంది.

నీ మౌనం
ఓ మహాసముద్రం
లోపల ఎన్ని
చేపలు కదులుతున్నాయో!

**-నాంపల్లి సుజాత**

చేసి చూపాడు. కలిగెనేని వాడు కానంగబడడయా అన్నదాన్నీ అబద్ధం చేసి తాను కన్పించి చూపించాడు. ఆలిలేని బాధ అంతింతగాదయా అన్నదాన్ని కూడా అబద్ధం చేశాడు. పడతి కొరకె పెక్కు పాటులు బడిరయా అని పుట్టుగాసె గట్టె భువినాంజనేయుడు అయ్యాడు. తనకునైనవాడు తానొక్కడేయగున్, తినగ తినగ నదియె తీయగానుండును అనుకున్నాడు.

రాధక్క పిల్లల విషయానికొస్తే యిద్దరమ్మాయిల్లో పెద్దమ్మాయి అవిటిది. కూర్చుని సాగాల్సిందే. మరో అమ్మాయి రూపంలో చూడదగ్గదే. ఇద్దరికీ కలిసి ఒకే మగడు. అతడి అవసరాలకు యిద్దరు, అవిటి అక్క అవసరాలకు చెల్లి తోడు. రాధక్క పెద్ద కొడుక్కు స్థాన బలాలు లేక గానీ మన కథా నాయకులకేం తీసిపోడు. భార్య కూడా తగిందనాల్సిందే రూపంలో.

రాధక్కకు లేచింది మొదలు పడుకునే వరకూ తీరికే. కొడుకులు, కోడళ్ళు, మనవలు. భర్త వుండీ, లేని లోటు తప్ప మరే లోటూ లేనిదే. సతికి సుతుల వలన సౌఖ్యంబుగలగదా అన్నది నిజమే. ఆమె కొడుకు- కోడళ్ళ సంసారాల కథా కాలక్షేపాలు చేస్తూంటుంది- అమ్మలక్కల యిళ్ళల్లో సీరియల్లను సాగదీస్తూంటుంది. మహాభారతం అసలు కథకు మధ్య మధ్యలో పిట్టకథలు కూడా. కథను అభినయాల్తో నాటకీయంగా సాగిస్తూంటుంది. ఉక్తివైచిత్ర్యాలతో కళాత్మకంగా నడిపిస్తుంది కథను. మనవడు కోడి రెట్టను బెల్లమనుకుని వుంటాడు, చేత్తో ముట్టకుండా కట్టె పుల్లతో తెచ్చి కథాభినయంలో లీనమై బోర్లా తెరిచి వున్న ఆమె నోట్లో పెడుతూంటే గమనించిన అమ్మ లక్కల్లో ఒకరు "అయ్యో! నీ మనవడు కోడి రెట్టను నోట్లో పెడుతూన్నాడు గదా" అన్నప్పుడు ఒళ్ళు జలదరించి ఆమె ఈ లోకానికి వస్తుంది. లేచి పరుగు పరుగున దూరం వెళ్ళి నోట్లోని కోడిరెట్టను ఉమ్మి "ఇంకా నయం, మింగిందాన్ని కాదు" అని వాళ్ళను చెంబెడు నీళ్ళడిగి పుక్కిలించి వుమిసి కథను మళ్ళీ మొదలెడుతుంది. "ఎక్కడివరకో చెప్పితిని" అని ఎవరో సాగిన కొనల్ని అందజేస్తే సాగిపోతూంటుంది కథలో. ఎవరికేం సుస్తీ చేసింది, ఎన్ని రోజులు మంచం మీంచి లేవంది, తెల్సిన డాక్టరును ఎప్పుడు తీసుకు వచ్చిందీ, డాక్టరు యింజక్షను చేశాడా లేక ఉత్తి టాబ్లెట్లే యిచ్చి చేయి దులుపుకున్నాడా, ఆమె చెప్పింది ఏమిటి, దానికి విరుద్ధంగా కోడళ్ళు చేసింది ఏమిటి లాంటివి. మగడ్ని మడియంగ జూసే ఆమె మాటకు కట్టుబడే నడుచు

కుంటారా కోడళ్ళు!

కథా నాయకుడు ఓ కిరాణా కొట్టు నడుపుతూం టాడు. మార్కెట్టుకు పాతకాపు. మున్సిపల్ ఎలక్షన్సులో వార్డు మెంబరుగా అతడ్ని పోటీకి నిలిపి వ్యాపారు లంతా అండగా నిలిచారు తమ ఖర్చుల మీదే. కానీ గెలువలేదు. ఓ వడ్డీ వ్యాపారి, జిల్లాకు ప్రథమ పౌరుడి అండదండల్తో గెలిచాడు. ఏ మార్గంలోనైనా సంపాదిం చడమే కథా నాయకుడికి అత్యవసరం. రోజూ రాత్రికి తాగడం, తిరగడం కూడా. అతడిది అందమైన విగ్ర హం. ఉత్సాహం నిండిన శరీరం. తెలివి నిండిన తలకాయ. వినియోగదారుల రాకపోకలు. అన్య పురుష వాంఛ ఆడదానికి యుండులాంటి వాళ్ళు కొందరైనా వుండరా వచ్చీపోయే వాళ్ళలో? అందమైన విగ్రహానికి సమర్పితమయ్యే అందమైన ఆడవాళ్ళుండరా? నిక్కమైన నీల మొక్కటైనను చాలు అన్నట్లు ఒక్కటే గాదు ఎన్నెన్నో వాళ్ళకూ, యితడికీ. తేనె తెరల జాడ తేనెటీగ ఎరుంగు, సుమరసంబు జూడ భ్రమరమెరుగు, పరమయోగి జూడ భక్తుండెరుంగురా అన్నట్లు ఒకరి జాడలో ఒకరు. వెలది చక్కదనము వెరపైన ఈడును. విభుని కరుణలేక విగతినుండు- భర్త కన్నా యితడే వాళ్ళకు ప్రియం. పరము కొరకు తనువు పాటించు నెరయోగులు వాళ్ళు. ఈడుకాని దాని యిష్టమీలాగురా అని భర్తను పక్కనెట్టి యితడి పొందులో పొదిగి పోతారు. జీవలింగ పూజ చేసెడివారికి శిలల రూప మందు చింత ఏల. వాళ్ళకు యితడే జీవలింగం. ఒడల తిన్న తిండి వడమించిగడితేరు అని ప్రియంగా అనుభవిస్తూంటారు- తంత్రిణీక మహిమ తినువాడె రుంగురా అని. వయసుదాని మేను వర్ణింపశక్యమే- కన్ననింపు బుట్టు కామిని యధరంబు- కొప్పు సొగసుగన్న కుచకుంభములు గన్న- కాంచి చెలుకులు గన్న కడుసొక్కు బుట్టురా- పువ్వుబోడి చుక్క బొట్టు గన్న- కాంత జూడదలచు కౌగిలింప - అంత మంతన మున ఆనంద కేళిరా- పాడిమొదవులందు, స్త్రీల పెదవులందు ఆశలు దిగినట్టి అయ్యలు వేరయా - తోయజాక్షిని బాయుదొరలెవ్వరును లేరు. మతము దారి మరచు మధురాధరము జూచి, మగువ రూపు జూచి మనసు మరచు, ఉవిదజూచి పరమ యోగంబు మరచురా అన్నట్లు అతడు. ముప్పులేనివాడె మొదటి సుజ్ఞానిరా అన్నట్లు, యింటికన్నా గుడిపదిలంలాగా మగువలతో రతీదేవి కేళులు దుకాణం మాటులోనే. వివిధ వనాల్లోని పుష్పాలు. మకరందాల్ని గ్రోలే తుమ్మెద. కుబుసాలూడ్చిన సర్పాలు. పెనవేతలు, జోగులాటలు, పెనుగులాటలు. వివిధ వనాల పుష్పా లకు ఒక్క తుమ్మెద. ఒక్క పుష్పానికి వివిధ వనాలు తిరిగే తుమ్మెదలు.

మధువు, మగువల్తో ఈనుతుండడంతో కొట్టు దివాళా తీసింది. కొట్టును వదిలేసినా మధువు, మగు వలు వీడుతాయా? ఉన్నఫలంగా పెద్ద మొత్తాల అవసరాలు. ఓ పేరు మోసిన ప్రైవేటు మెడికల్ ప్రాక్టీష నరు యితడి దగ్గరి మిత్రుడు. అందమైన ముత్తయి దవలు చుట్టి అతడి ప్రాక్టీసును ముండమోపారు. ప్రాక్టీసు ముండమోపినా, ముత్తయిదువలు వదులు తారా? మధువు వూరుకుంటుందా?

కథా నాయకుడూ, డాక్టరూ మరి కొందర్ని కలుపు కుని రోడ్లు లేని మారుమూల గ్రామాల్లో అడ్డమైన సంపాదనపరుల యిళ్ళకు రాత్రిళ్ళు వెళ్ళేవాళ్ళు. ఏదో ఓ రూపంలో వెళ్ళేవాళ్ళు. నక్సలైట్లుగానో, పోలీసుల్లా గానో, దొంగల్లాగానో. ఆఖర్న దొంగలుగా తేలి కటకటాల లోపల యిరుక్కున్నారు. మనిషి కడుపులో వున్నప్పుడే తెలివిమీరిన వాడు అభిమన్యుడిలా. ద్వాపరయుగంలోనేమి, జీనోం యుగంలోనేమి! యుగధర్మపు స్వరూపాలు తేడా కావచ్చుగానీ. కృష్ణపర మాత్మ జైళ్ళో పుడితే కథా నాయకుడు జైల్లో గడిపాడు. పరమాత్మలాగే కథా నాయకుడూ పరభామల భాండా ల్లోని పాలను త్రాగాడు. రాజనీతిని నడిపాడు. ఆఖర్న విషాదంలో తనువు చాలించాడు- అకాలంలోనే- ముసలితనం చూడకుండానే.

కథానాయకుడు అకాలంలోనే మంచం పట్టాడు. కాయకష్టంతో యింటిని సాగదీసుకురావాల్సిన భార్య. కలాలుండాల్సిన పిల్లల లేత చేతుల్లోకి కాయకష్టాలు.

కథా నాయకుడి కాయం వేదనల్ని పాపుకుంది. పాపం, అతడు అకాలంలోనే చనిపోయాడు అండలేని భార్యా పిల్లల్ని వదిలి. కథా నాయకుడు కుటుంబానికి శాపంగా మిగిలాడు.

ఇరవయ్యొకటో శతాబ్దపు నాగరికతలో వాళ్ళ బ్రతుకులు వాళ్ళ తాతల్లాగే రెండు శతాబ్దాలు వెనుకబడే సాగుతున్నాయి. నాగరికత ఎంత సాగినా వాళ్ళ బ్రతు కులు బయలుదేరిన చోటికే. వాళ్ళ బ్రతుకులు గుం డ్రంగా వున్నాయి. వాళ్ళ బ్రతుకులు యింకా గుండ్రం గానే వున్నాయి భూమిలాగా. భూమి యింకా గుండ్రం గానే వుంది వాళ్ళ బ్రతుకులకు. ఈదుతూనే వున్నారు పిల్లలు కాల ప్రవాహంలో చేపల దండులా. ■